

గడ్డం సమ్మయ్యను సత్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# జానపద కళలకు జీవం పోస్తున్న సమ్మయ్య

### అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

దేవరుప్పుల, మార్చి 17: అంతరించి పోతున్న జానపద కళలకు చిందు యక్ష గాన కళాకారుడు గడ్డం సమ్మయ్య జీవం పోస్తున్నారని అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి అన్నారు. అనురాగ్ యూనివర్సిటీ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య హాజరు కాగా ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జానపద కళలకు సమ్మయ్య అందిస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీ అవార్డు ప్రకటించిందన్నారు. గడ్డం సమ్మయ్య మాట్లాడుతూ మన సం స్కృ తీసంప్రదాయాలు, కళలను విద్యార్థులు పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వీసీ రామచం ద్రం, రిజి స్ట్రార్ బాలాజీ, సీఈవో నీలిమ, డీన్లు మత్తారెడ్డి, విజయ్‌కుమార్, విష్ణుమూర్తి, సతీశ్‌కుమార్, సుధీర్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న, నారాయణ్‌రెడ్డి, వసుధ పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

# వధూవరులకు ఎమ్మెల్యే కడియం ఆశీర్వాదం

జఫర్‌గఢ్, మార్చి 17 : మండలం లోని తమ్మడపల్లి(జీ) గ్రామానికి చెందిన స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు–స్వ రూప దంపతుల కుమార్తె మానస–రాజే శ్‌కుమార్ వివాహం ఆదివారం జరిగింది. వివాహ వేడుకలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబీశ్రీనివాస్, సొసైటీ చైర్మన్ కరుణాకర్ రావు, వైస్ ఎంపీపీ కనకయ్య, వ్యవసా య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మారుజోడు రాంబాబు, రజాక్‌యాదవ్, అయోధ్య, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల కోసం చల్లని తాగునీరు



కూలింగ్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న శౌరిరెడ్డి

చిల్పూరు, మార్చి 17 : వేసవిలో ప్రజ లకు చల్లని తాగునీరు అందించేందుకు బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగిరెడ్డి శౌరిరెడ్డి తెలిపారు. ఆది వారం మండలంలోని లింగంపల్లిలో ఏర్పాటు చేసిన కూలింగ్ వాట ర్‌ప్లాంటును ఆయన ప్రారం భించారు. ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు రూ.90వేల వ్యయంతో యం త్రాన్ని ఏర్పాటు చేశామని వివ రించారు. అనంతరం గ్రామస్తు లకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కనుకటి రవీం దర్, సమ్మక్క–సారలమ్మ జాతర కమిటీ వైస్‌చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్, కనుకటి రాజన్న, శ్రీనివాస్, నరేందర్, సత్తయ్య, బుచ్చి రాజు, యాదగిరి, రమేశ్ పాల్గొన్నారు.

# ఉచితంగా పండ్ల మొక్కల పంపిణీ



పండ్ల మొక్కలను పంపిణీ చేస్తున్న వివేకానంద సేవా సమితి ప్రతినిధులు

జనగామ చౌరస్తా, మార్చి 17 : పర్యా వరణ పరిరక్షణలో భాగంగా ఆదివారం వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల శేఖర్ మాట్లా డుతూ పర్యావరణ పరిర క్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రకృతితో మమే కమై జీవించాలని, ప్రకృతికి హాని కలిగిస్తే మానవ మను గడకే ప్రమాదం ఏర్పడు తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్ర మంలో సేవా సమితి నాయకులు యాద గిరిరెడ్డి, గుగ్గిల్ల మహేశ్, రవికుమార్, రాజు, బాల్‌నర్సయ్య, సత్యనారాయణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WAWANTED HOSPITAL STAFF
★GNM నర్సులు, మెడికల్ షాప్ సేల్స్‌మెన్స్ మరియు Lab–టెక్నీషియన్స్ అనుభవం గల వారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM.
NTW-0362

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

## డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మార్చి 17 : ఉపాధ్యాయ నియామక పరీక్షకు(డీ ఎస్సీ) హాజరయ్యే జిల్లాలోని షెడ్యూల్డ్ కులానికి (ఎస్సీ) చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెండు నెలల ఉచిత శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభి వృద్ధి అధికారి (ఎస్సీడీడీ) కే దయా నంద రాణి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడు దల చేశారు. డైట్, బీఈడీతోపాటు టెట్‌లో ఉత్తీర్ణత సాధించిన వారు మాత్రమే అర్హులని ఆమె పేర్కొ న్నారు. అభ్యర్థులు ఈ నెల 26వ తేదీలోపు ఆన్‌లైన్ వెబ్‌సైట్ https://TSstudycircle.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని దయానంద రాణి సూచించారు.

## వర్ష సూచన..
## రైతుల హైరానా

### ఎనుమాముల మార్కెట్ యార్డులో మక్కలపై టార్పాలిన్లు కప్పిన రైతులు

కాశీబుగ్గ, మార్చి 17 : నల్లని మ బ్బులు వచ్చి ఆదివారం చినుకులు పడడంతో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో సీసీరోడ్డుపై మక్కలను ఆరబోసిన రైతులు హైరా నా పడ్డారు. వెంటనే మక్కలను ఒక చోట చేర్చి టార్పాలిన్లు కప్పారు. 20వ తేదీ వరకు వర్షాలు పడే అవ కాశం ఉందని హైదరాబాద్ వాతావ రణ కేంద్రం వెల్లడించినట్లు మార్కె ట్ అధికారులు తెలిపారు. దీంతో రైతులు తగు జాగ్రత్తలు తీసుకున్నా రు. కాగా వ్యవసాయ ఉత్పత్తులను తీసుకొచ్చే రైతులు తప్పనిసరిగా రేకు లషెడ్‌లో బస్తాలు వేసుకోవాలని అధికారులు సూచించారు.





జనగామ పట్టణంలో పరీక్షలకు సిద్ధం చేసిన తరగతి గది

# ఆల్ ది బెస్ట్..

- నేటి నుంచి 'పది' పరీక్షలు
- జిల్లా వ్యాప్తంగా 41పరీక్ష కేంద్రాలు
- హాజరుకానున్న 3,138మంది బాలురు, 3,560 మంది బాలికలు
- సర్వం సిద్ధం చేసిన విద్యాశాఖ అధికారులు
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

జనగామ చౌరస్తా, మార్చి 17 : పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 18వ తేదీ (నేటి) నుంచి జరగను న్నాయి. ఇందుకోసం విద్యాశాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. జనగామ అసెంబ్లీ నియోజకవర్గం పరి ధిలో 15, స్టేషన్ ఘన్‌పూర్ 17, పాలకుర్తి పరిధిలో 9పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల నుంచి 3,138మంది బాలురు, 3,560మంది బాలికలు పరీక్షకు హాజరుకా నున్నారు. ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరగనుంది. ఇందుకోసం 41మం ది చీఫ్ సూపరింటెండెంట్లు, 41మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 41 మంది సిట్టింగ్ స్క్వాడ్లు, 2ఫ్లయ్యింగ్ స్క్వాడ్ బృందాలు, 397మంది ఇన్విజిలేటర్లు, 82మంది అటెండర్లు, 82మంది వాటర్‌మెన్లతోపాటు వైద్య సిబ్బంది విధులకు హాజరవుతారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అవసరమైన తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, టాయిలెట్స్ వసతి కల్పించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144సెక్షన్ అమలుతోపాటు సీసీ కెమెరాల నిఘా ఉంటుంది. పరీక్ష రాసే విద్యార్థులు తమ వెంట సెల్‌ఫోన్లు తీసుకురావొ ద్దని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష పేపర్లను పోలీసు ఎస్కార్ట్ వాహనంతో మాత్రమే తరలిస్తారు. ప్రతి కేంద్రం వద్ద ఇద్దరు ఏఎస్సైలు, సబ్ సెంట్రీతో బందోబస్తు నిర్వహిస్తారు. విద్యార్థులు సమ యానికి పరీక్ష కేంద్రానికి చేరుకునే విధంగా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. విద్యా ర్థులకు ఎదురయ్యే సందేహాల నివృత్తికి ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్ 6304062768 ఏర్పాటు చేశారు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతయుత వాతావరణంలో విద్యార్థులు పరీక్ష రాసేలా అధికారులు చర్యలు చేపట్టారు. పరీక్ష రాసే సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశాలు జారీ చేశారు.

### విద్యార్థులకు ప్రత్యేక వసతులు..



జిల్లాలో పదో తరగతి పరీ క్షలు సజావుగా నిర్వహించేం దుకు సర్వం సిద్ధం చేశాం. ప్రశాంతయుత వాతావర ణంలో విద్యార్థులు పరీక్ష రాసేలా 41కేంద్రాల్లో అవసర మైన మౌలిక వసతులు కల్పించాం. వేసవి కావ డంతో ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్‌ఎస్ ప్యాకెట్లతో పాటు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశాం. గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకునేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించాం. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రత్యేక కం ట్రోల్ నంబర్ 6304062768 ఏర్పాటు చేసి వారి సందే హాలను నిపుణులతో నివృత్తి చేసేలా చర్యలు తీసు కుంటున్నాం. పదో తరగతి ఫలితాల్లో జిల్లా ప్ర థమ స్థానం సాధించేలా విద్యార్థులకు శిక్షణ ఇచ్చాం.

- కే రాము, జిల్లా విద్యాశాఖాధికారి

## 'పది' పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు

### నోడల్ అధికారి కొమురయ్య

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 17 : నేటి నుంచి పదో తరగతి వార్షిక పరీ క్షలు జరుగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు నోడల్ అధికారి కొమురయ్య తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 18నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని తెలి పారు. తమ పరిధిలో ఏడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 1,051మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలి పారు. ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీ క్షలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. పరీక్ష ప్రారంభ సమయానికి 5నిమిషాలు ఆలస్యమైనా అనుమతి ఉంటుందన్నారు. విద్యార్థులు 30ని మిషాలు ముందుగా పరీక్షా కేంద్రానికి వస్తే ఆందోళన చెందకుండా పరీక్ష రాసే అవకాశం ఉంటుందన్నారు.



గోపాల్‌నగర్‌లో ఆందోళన చేస్తున్న గుడిసెవాసులు

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### సీపీఎం రాష్ట్ర నాయకుడు అబ్బాస్

బచ్చన్నపేట, మార్చి 17 : ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ డిమాండ్ చేశారు. మండలంలోని చినరామన్ చర్ల శివారు గోపాల్‌నగర్‌లో కొనసాగుతున్న గుడిసెవాసుల పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. గోపాల్‌నగనర్‌లో 174సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిలో నిరుపేదలు గుడిసెలు వేసుకుని పోరాటం చేస్తున్న నేపథ్యంలో ఆదివారం అబ్బాస్ వారిని కలిసి సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేనంబర్ 174లో 8ఎకరాల 16గుంటల ప్రభుత్వ అసైన్డ్ భూమి ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చెబుతుండగా, ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకున్నా రని వివరించారు. వీరిని ఖాళీ చేయించేందుకు తహసీల్దార్‌తోపాటు, పోలీ సులు పలుమార్లు దాడులు చేశారని, విచక్షణా రహితంగా కొట్టారని తెలి పారు. ఈ దాడులపై తాము మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయ నున్నట్లు అబ్బాస్ తెలిపారు. మరోవైపు రికార్డులను కోర్టుకు సమర్పించ డంతో తహసీల్దార్ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్, భూసా ధన కమిటీ కన్వీనర్ పర్వతం నర్సింహులు, రామగళ్ల అశోక్, మినలా పురం ఎల్లయ్య, వెంకటవ్వ, రాజవ్వ పాల్గొన్నారు.

## నేటి 'ప్రజావాణి' రద్దు

జనగామ చౌరస్తా, మార్చి 17 : ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ( కోడ్) ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు పేర్కొ న్నారు. దీనిని జిల్లా ప్రజలు గమనించి ఎన్నికల కోడ్ ముగిసే వరకు కలె క్టరేట్‌కు రావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.



దొడ్డి కొమురయ్య స్తూపం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

# చట్టసభల్లో బీసీల వాటా సాధిద్దాం

### ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్

దేవరుప్పుల, మార్చి 17 : చట్ట సభల్లో బీసీల వాటా సాధించే వరకు తమ పోరాటం ఆగదని ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. బీసీల మహాపా దయాత్ర ఆదివారం మండలంలోని కడవెం డికి చేరుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్తూపం వద్ద జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజక్క, వెలుగు వనితక్క, హిందూ బీసీ మహాసభ బత్తుల సిద్ధేశ్వర్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేక పోతుల నరేందర్ నివాళులర్పించి మాట్లా డారు. మహాపాదయాత్ర ప్రారంభమై 17 రోజులైందని, ఇప్పటి వరకు 320కిలోమీటర్లు యాత్ర కొనసాగిందన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం, రాష్ట్ర సాధన కోసం పోరాడిన నల్ల నర్సింహులు, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, మారోజు వీరన్నలాంటి అనేక మంది త్యాగధనుల స్ఫూర్తితో బీసీల వాటా సాధిద్దామని పిలుపునిచ్చారు. ఈ నెల 20న సర్దార్ సర్వాయి పాపన్న స్వగ్రామం ఖిలాషాపురంలో ముగింపు సభ ఉంటుంద న్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ చింతం ప్రవీణ్‌కుమార్, ఉద్యమ నాయకులు సోమ రామమూర్తి, సూరం నిరంజన్, గోధు మల కుమారస్వామి, సామాజిక సేవకురాలు దిడ్డి ధనలక్ష్మి, తిప్పని ముకుంద, నాగమణి, గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గిరగాని క్రాంతిగౌడ్, కడవెండి మా జీ సర్పంచ్ హనుమంతు, తాటిపల్లి మ హేశ్, కాశబోయిన నగేశ్, బెల్లి సోమయ్య, పంతం సోమయ్య, పెద్ది సత్యనారాయణ, కాశబో యిన మల్లేశ్, పైండ్ల బాలనర్సు, అసనాల మల్లాజీ, బత్తుల సత్తయ్య, పైండ్ల వెంకటర మణ, మైసారావు, నర్సయ్య పాల్గొన్నారు.

# బాధితుడికి స్నేహితుల భరోసా

### వైద్య ఖర్చులకు కోసం రూ.70,500ల ఆర్థిక సాయం




బాధితుడికి ఆర్థిక సాయం అందిస్తున్న మిత్రులు

దేవరుప్పుల, మార్చి 17: కిడ్నీ వ్యాధితో చికిత్స పొందుతున్న బాధితు డికి అతడి స్నేహితులు ఆర్థిక సాయం అందించి మేమున్నామని భరోసా క ల్పించారు. వివరాల్లోకి వెళ్తే.. మండ లంలోని చౌడూరుకు చెందిన అమృ తం వెంకటేశ్వర్లు కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నా డు. ఇప్పటికే ఓ కిడ్నీ దెబ్బతినగా, మ రో కిడ్నీ 60శాతం పాడైందని వైద్యు లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న చినమడూరు ఉన్నత పాఠశాలలో పదో తర గతి చదివిన వెంకటేశ్వర్లు స్నేహితులు స్పందించారు. బాధితుడికి చేయూతనందిం చేందుకు రూ.70,500 వేలు పోగు చేసి ఆది వారం చౌడూరులో అందించారు. వైద్య ఖర్చులకు మరింత సాయం అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఆర్థిక సాయం అందిం చిన వారిలో గొడిశాల శ్రీనివాస్, జొన్నల సంతోష్, బాశెట్టి శేఖర్, పెల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్ : తాటికొండలో జరిగిన సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



జఫర్‌గఢ్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 17 : పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండలంలోని తాటి కొండలో నిర్వహించారు. స్థానిక జడ్పీహెచ్‌ఎస్ పాఠశా లలో 1987–1988లో పదో తరగతి చదివిన విద్యా ర్థులు సమావేశం నిర్వహించారు. మూడు దశాబ్దాల అనంతరం కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యా యంగా పలుకరించుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 8, 9,10 తరగతుల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు తమవంతు సాయం అందించి ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో ఏదునూరి వెంక ట్రాజం, భాశెట్టి హరిప్రసాద్, అక్కనపల్లి అంజయ్య, నీల యాదగిరి, చేరాలు, బేతి మంజుల, సుల్తానా, రేణుక, రమాదేవి, సాంబయ్య, వెంకటేశ్వర్లు, చంద్రశే ఖర్, ఖుర్బాన్‌అలీ పాల్గొన్నారు.

### కూనూరు ఉన్నత పాఠశాలలో..

జఫర్‌గఢ్ : మండలంలోని కూనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1978లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. గ్రామ శివారులోని ప్రకృతి చికిత్సాలయం ఆవరణలో నిర్వ హించిన సమావేశంలో 25మంది పూర్వ విద్యార్థులు కుటుంబాల సమేతంగా కలుసుకున్నారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుని చిన్ననాటి మధుర జ్ఞాపకా లను గుర్తు చేసుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. మరణించిన బాల్య మిత్రు లకు నివాళులర్పించారు.

కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిలువేరు రవీం దర్, ఎం జయసింహారెడ్డి, పీ నాగార్జునప్రసాద్, తోట భాస్కర్, పద్మ, పిచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, భద్రీనాథ్, నర్సయ్య పాల్గొన్నారు.



చిల్పూరులోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయం

# 22న బుగులు వెంకన్న కల్యాణం

### బ్రహ్మోత్సవాల నేపథ్యంలో దేవాదాయశాఖ ఏర్పాట్లు



ఆలయంలో స్వామివారు

చిల్పూరు, మార్చి 17 : మండల కేంద్రంలో వెలిసిన బుగులు వేంకటేశ్వర స్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, ఆలయ కార్యని ర్వహణాధికారి భాగం లక్ష్మీప్రసన్న తెలి పారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 22న జరిగే స్వామి వారి కల్యాణ వేడుకలకు ముఖ్యఅతిథిగా అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ షేక్‌రిజ్వానీబాషాను ఆహ్వానించినట్లు వివరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 18న స్వామివారి పర మపదోత్సవం ఉంటుందన్నారు. 19న విశ్వక్సేన పూజ, స్వస్తివాచనం, 20న యాగశాల ప్రవేశం, ద్వారతోరణం, పతాక పూజ, ధ్వజారోహణం, గరుడముద్ద ఉంటుంది. 21న నిత్యవిధి హోమం, రాత్రి 8గంటలకు ఎదుర్కోళ్లు, 22న స్వామివారి కల్యాణ మహోత్సవం, సాయంత్రం 6గం టలకు హోమం, బలిహరణం, 23న ఉదయం 9గంటలకు హోమం, బలిహరణం, సాయంత్రం 6గంటలకు రథోత్సవం, 24న హోమం, బలి హరణం, మహాపూర్ణాహుతి ఉంటాయి. అనంతరం చక్రస్నానం, సాయంత్రం 6గంటలకు శ్రీపుష్పయాగం తిరువీధి సేవ, ఏకాంతసేవ కొనసాగుతాయని వారు వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు సంగోజు మోహనాచారి, పెద్ది నారాయణ, పుల్యాల నారాయణరెడ్డి, జక్కుల రాజశేఖర్, కనకం మధు, గాజుల రజిని, బాల రాజు, కిరణ్‌రెడ్డి, మేకల మల్లేశం, దుబ్బ ఎల్లయ్య, సత్యనారాయణ, వికాస్‌రెడ్డి, ఉప్పరి గణేశ్, ఆలయ ప్రధాన అర్చకుడు రవీందర్‌శర్మ, జూనియర్ అసిస్టెంట్ రమేశ్, వీరన్న, రాజశేఖర్, మహేశ్ పాల్గొన్నారు.

## సోమేశ్వరుడికి వెండి కలశం బహూకరణ



స్వామి వారికి వెండి కలశం బహూకరిస్తున్న భక్తులు

పాలకుర్తి, మార్చి 17 : మండల కేంద్రంలోని స్వయం భూ సోమేశ్వర లక్ష్మీన రసింహస్వామి ఆల యానికి భక్తులు కాను కలు అందిస్తున్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన పొన్నాల వీరయ్య, చంద్రకళ కుటుంబ సభ్యులు స్వామివారికి రూ.40వేల విలువైన 500గ్రాముల వెండి కలశాన్ని బహూకరించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శోభన్‌బాబు, స్పందన, గణేశ్, గీత, సతీశ్, రమాదేవి, దేవస్థాన ఈవో లక్ష్మీప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## రేపు మెగా వైద్య శిబిరం


బచ్చన్నపేట, మార్చి 17 : వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండ లంలోని రామచంద్రాపురంలో ఈ నెల 19న మల్టీమెగా ఉచిత వైద్యశి బిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేశ్‌కుమార్ తెలి పారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామంలోని రైతు వేదిక వద్ద ఉదయం 9గంటలకు శిబిరం ప్రారంభమ వుతుందన్నారు. ఊపిరితిత్తులు, గుండె సంబంధిత వ్యాధులు, మోకాళ్ల నొప్పులు, బీపీ, షుగర్, దంత, కంటి సంబంధిత వైద్య పరీక్షలు ఉంటా యన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



యాదవరెడ్డిని సన్మానిస్తున్న తీగల మహేందర్, నాయకులు

## ఉత్సవ కమిటీ చైర్మన్‌కు సన్మానం


చిల్పూరు,మార్చి 17 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డిని కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి తీగల మహేందర్ ఘనంగా సన్మానించారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో యాదవరెడ్డి మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో దేవస్థాన డైరెక్టర్లు సంగోజు మోహనచారి, జక్కుల రాజశేఖర్, గాజుల రజని, నాయకులు తౌటి సునీల్, రాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మహేందర్

## మృతురాలి కుటుంబానికి చేయూత

చిల్పూరు, మార్చి 17 : మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన ఎడ్ల యాకమ్మ ఇటీవల మృతి చెందారు. కాంగ్రెస్ స్టేషన్‌ఘన్‌పూర్ ని యోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కాంగ్రెస్ మం డల ఇన్‌చార్జి తీగాల మహేందర్ ఆదివారం 50కిలోల బియ్యాన్ని అంద జేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమం లో రాజవరం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నల్ల ఎల్లయ్య, ఎడ్ల యాద య్య, బీసీసెల్ ప్రెసిడెంట్ జక్కుల రాజయ్య, చిల్పూరు దేవస్థాన డైరెక్టర్ జక్కుల రాజశేఖర్‌యాదవ్, ఎడ్ల కర్నాల శ్రీనివాస్, ముక్కర కుమార్, ఎడ్ల మొగిలి, ముక్కర రాజు, ఎడ్ల శ్రీను, ఎడ్ల ఎల్లయ్య పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న శివకుమార్

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

బచ్చన్నపేట, మార్చి 17 : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన మల్గ సాయిలు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృ తుడి కుటుంబ సభ్యులను సామాజిక సేవకుడు కోడూరు శివకుమార్ గౌడ్ ఆదివారం పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. నాయకులు కర్రె చంద్రయ్య, ఎంటె శ్రీనివాస్, చీర సత్తయ్య, కొము రయ్య, మహేందర్, మల్గ నాగులు, తేలు కిష్టయ్య పాల్గొన్నారు.